తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల   కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
19.02.2025 | పేజీలు : 08
Follow :




## వికసిత భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో
# మైనింగ్ రంగానిది కీలకపాత్ర

### క్రిటికల్ మినరల్స్ మైనింగ్‌లో అవకాశాలపై సింగరేణి అధ్యయనం

### ఎంఈఏఐ జాతీయ సదస్సులో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

**గోదావరిఖని, జనంసాక్షి:** మన దేశాన్ని 2047 నాటికి అగ్రదేశంగా తీర్చిదిద్దేందుకు రూపొందించుకున్న వికసిత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగం పాత్ర అత్యంత కీలకమని..ముఖ్యంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో గణనీయమైన పురోగతి సాధించాల్సిన అవసరం ఉందని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, ఉప ముఖ్యమంత్రి వర్యులు ప్రోత్సాహంతో క్రిటికల్ మినరల్స్ అన్వేషణలో ఉన్న అవకాశాలపై సింగరేణి ఆధ్వర్యంలో అధ్యయనానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా మైనింగ్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం, బడ్జెట్లో ప్రత్యేక నిధులను కేటాయించడం ద్వారా ఈ రంగంపై దృష్టిసారిస్తోందన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో బొగ్గు , ఇనుము తదితర ఖనిజాన్వేషణ పెద్ద ఎత్తున సాగుతోందని, రానున్న రోజుల్లో క్రిటికల్ మినరల్స్ కు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో 'ఖనిజ అన్వేషణ: ఆత్మనిర్భర్ వికసిత భారత్-2047 వైపు ముందడుగు అన్న అంశంపై హైదరాబాద్ లో రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. లిథియం, కోబాల్ట్, నికెల్ తదితర అరుదైన ఖనిజాల అన్వేషణ చేపట్టడం ద్వారా భవిష్యత్ టెక్నాలజీ అభివృద్ధికి దోహదపడిన వాళ్లం అవుతామన్నారు. ముఖ్యంగా మన దేశాన్ని 2070 నాటికి నెట్ జీరో గా మార్చాలన్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ అరుదైన ఖనిజాల అన్వేషణ ప్రస్తుతం అత్యవసరమన్నారు.

మిగతా 2లో..

# గెలుపే లక్ష్యంగా పనిచేయండి

### ఎన్నికల్లో కష్టపడ్డ వారికి మంచి గుర్తింపు ఉంటుంది
### అనుసరించాల్సిన వ్యహాలపై కార్యకర్తలకు ప్రణవ్ దిశా నిర్దేశం



**జమ్మికుంట(జనంసాక్షి):** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ మంగళవారం జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్,జమ్మికుంట, వీణవంక ఇల్లందకుంట, కమలాపూర్, మండలాల్లో, రెండు మున్సిపాలిటీ పట్టణాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కాంగ్రెస్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ గడచిన సంవత్సర కాలంలో ప్రభుత్వం నిరుద్యోగులకు 55 వేల పైచిలుకు ఉద్యోగాలు అందజేసిందని,42 నియోజకవర్గాల కంటే ఈ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ ఇచ్చి హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని దీన్ని ఓటర్ల ఇంటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.ఇతర అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి చాలా తేడా ఉందని విద్యాసంస్థల పేరునే తన ఇంటిపేరుగా మార్చుకొని,పట్టభద్రుల సమస్యలపై శాసనమండలిలో చర్చిస్తారని, వాటి పరిష్కారం కొరకు కృషి చేస్తారని అన్నారు.గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో

మిగతా 2లో..

# చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ



### ఉపాధ్యాయునిగా విద్యను బోధించిన కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

**గాంధారి(జనంసాక్షి):** చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సబ్జెక్టు లో వారీగా రివిజన్ చేయించాలని తెలిపారు. గాంధారి మండలం పేట్ సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు సన్నద్ధత పై హెడ్ మాస్టర్, టీచర్లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉదయం 5 గంటలకే నిద్రలేవడం అలవాటు చేసుకోవాలని, ఉదయం పూట చదువుకోవాలని తెలిపారు. విద్యార్థులకు

మిగతా 2లో..



## నిర్దేశిత పనులను ప్రతి ఒక్కరు సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ఓదెల,ఫిబ్రవరి 18(జనంసాక్షి) :** నిర్దేశిత పనులను మండలాల్లో ప్రతి అధికారి సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఓదెల మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు.ఓదెల మండలం కొలనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలనూర్, నాంసాని పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పోత్కపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వ్యవసాయ సహకార సంఘం, ఓదెల మండల కేంద్రంలోని కేజీబీవీ ,ఎంపిడిఓ , తహసిల్దార్ కార్యాలయం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లను కలెక్టర్ తనిఖీ చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తనిఖీ తర్వాత జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్.సి.డి సర్వే

మిగతా 2లో..

## ముదురుతున్న ఎండలు..
# పెరిగిన నీటి ఎద్దడి

- గ్రామాల్లో తప్పని తాగునీటి తిప్పలు
- అంతంత మాత్రంగానే భగీరథ నీళ్లు

***ఓ వైపు రోజు రోజుకు ఎండలు ముదురుతుండగా మరో వైపు గ్రామాల్లో తాగు నీటి ఎద్దడి మొదలైంది. తాడ్వాయి మండలంలోని ఆయా గ్రామాల్లో తీవ్ర నీటి సమస్యలు తలెత్తుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. మరోవైపు ఈ సారి వేసవి ఎండలు ఫిబ్రవరి రెండో వారంలోనే తీవ్ర మయ్యాయి. ఓ వైపు మండుటెండలు, మరో వైపు తాగునీటి తిప్పలుతో ప్రజలు సతమతమవుతున్నారు.***

**తాడ్వాయి(జనంసాక్షి):** మార్చి నెలలో ఉండాల్సిన ఎండలు ముందుగానే ఫిబ్రవరి లోనే మండి పోతున్నాయి. ఈ విషయాన్ని వాతావరణ శాఖ సైతం స్పష్టం చేసింది. అయితే ఎండలు ముదరడంతో ఆయా గ్రామాల్లో బోర్లు అడుగంటిపోతున్నాయని రైతులు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాడ్వాయి మండలంలోని క్రిష్ణాజివాడి, తాడ్వాయి, చిట్యాల్ తో పాటు పలు గ్రామాల్లో



తాగునీటి కష్టాలు మొదలయ్యాయని వాపోతున్నారు. గ్రామాల్లో రోజు రోజుకు తాగునీటి కొరత పెరుగుతుందని ఆయా గ్రామస్తులు వాపోతున్నారు. అయితే ఇంటింటికి అందే మిషన్ భగీరథ నీటి సరఫరా అంతంత మాత్రంగానే ఉందని అవి సరఫరా అయినా అర గంటలో తమకు ఏ మాత్రం సరిపడా నీరు అందడం లేదని వాపోతున్నారు. దీంతో బోరుబావులను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొందని పేర్కొంటున్నారు. ఇప్పటికే వ్యవసాయ బోరుబావుల వద్ద నుంచి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఆయా గ్రామాలకు ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. గ్రామ పంచాయతీల పాలకవర్గం

మిగతా 2లో..



## నుమాయిష్‌లో సింగరేణి స్టాల్‌కు
# ద్వితీయ బహుమతి

### సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ అభినందనలు

**గోదావరిఖని,యైటింక్లయిన్ కాలనీ (జనంసాక్షి) :** హైదరాబాద్ నాంపల్లిలో జరిగిన 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్) లో సింగరేణి సేవా సమితి ఏర్పాటు చేసిన మహిళా శక్తి మార్కెట్.. స్వయం ఉపాధి ఉత్పత్తుల స్టాల్కు ద్వితీయ బహుమతి లభించింది. నుమాయిష్‌లో మొత్తం 2200కు పైగా స్టాల్స్ ఏర్పాటు చేయగా.. ఇందులో ప్రభుత్వ విభాగంలో సింగరేణి సేవా సమితి స్టాల్కు బహుమతి లభించింది. సోమవారం రాత్రి జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. స్టాల్ డెకరేషన్, వస్తు విక్రయాలు జరుగుతున్న తీరు, సందర్శకుల అభిప్రాయాలు తదితర అంశాలను పరిశీలించిన న్యాయ నిర్ణేతలు ఉత్తమ స్టాల్స్ను ఎంపిక చేసినట్లు సొసైటీ నిర్వాహకులు వెల్లడించారు. నుమాయిష్‌లో ప్రదానం చేసిన బహుమతిని ఈడీ

మిగతా 2లో..



## విగ్రహ నిర్మాణం కోసం విరాళం

**రూ.4.50 లక్షలు అందజేత**

**పెద్ద కొడప్గల్ ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** మండల కేంద్రంలో నిర్మించనున్న చత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణం కొరకు మంగళవారం మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి దంపతులు 4,50,000 రూపాయలు విరాళం అందజేశారు. మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి విగ్రహ గద్దె నిర్మాణం కోసం 2,00,000 రూపాయలు, ఆయన భార్య అరుణ జ్యోతి విగ్రహం కోసం 2,50,000 రూపాయలు నిర్వాహకులకు అందజేశారు. బజరంగ్దళ్ సభ్యులు ఉన్నారు.

## మురుగునీరు నిలిచిపోకుండా..

**పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలి: అదనపు కలెక్టర్ అరుణశ్రీ**



**గోదావరిఖని, జనంసాక్షి:**మురుగునీరు నిలిచిపోకుండా శిథిలమైన నాలాలను పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె. అరుణశ్రీ ఆదేశించారు.మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 10, 38, 39 డివిజన్‌లలో పర్యటించి ఉపరితల కాలువలను పరిశీలించారు.2ఎ ఇంక్ లైన్ మోరీ వద్ద శిథిలమైన నాలా కారణంగా మురుగునీరు నిలిచిపోయిన నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురికాకుండా వరద నీటికాలువల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. 39వ డివిజన్‌లోని ఎన్‌టిపిసి డంపింగ్ యార్డ్‌ను పరిశీలించి చెత్త పేరుకుపోకుండా కుప్పలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు.నిబంధనలకు విరుద్ధంగా చెత్తను తగలబెట్టరాదని అన్నారు.అదనపు కలెక్టర్ వెంట నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, ఎస్ఇ శివానంద్,డిఇఇ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టాభద్రుల ఎన్నికల్లో సత్తా చాటాలి

**కాంగ్రెస్ కార్యకర్తలకు ఒడితల ప్రణవ్ బాబు దిశా నిర్దేశం**

వీణవంక (జనంసాక్షి): మండల కేంద్రంలోని స్థానిక శ్రీ లక్ష్మి గణపతి గార్డెన్స్‌లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించిన కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఇటీవల జరగబోయే పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అల్ఫోర్స్ కళాశాల యజమాని నరేందర్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి విజయం సాధించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కష్టసుఖాల్లో పాలుపంచుకొని ఏకైక వ్యక్తి నరేందర్ రెడ్డి వారి గెలుపు కోసం అహర్నిశలు కృషిచేస్తామన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి,టిపిసిసి సభ్యులు భగవాన్ రెడ్డి,కొమ్మిడి రాకేష్ రెడ్డి,ఎండీ సాహెబ్ హుస్సేన్,ఐలయ్య యాదవ్,తిరుపతి రెడ్డి,రాజిరెడ్డి,కొండల్ రెడ్డి,యూత్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి,సునీల్,ఎండీ రషీద్,నల్లగోని సతీష్, మహిపాల్ రెడ్డి,గెల్లు శ్రీనివాస్,తిరుపతి రెడ్డి,చదువు జైపాల్ రెడ్డి, జున్నుతుల మధుకర్ రెడ్డి,ఈదునూరి పైడి కుమార్,మసాడి చొక్కా రావు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాలుగోన్నారు



## పట్టభద్రులంతా కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి పట్టంకట్టండి

జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్
పులి ఆంజనేయులు గౌడ్




**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డికి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ యువతీ యువకులను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా పాటిస్తూ గడిచిన సంవత్సర కాలంలోనే కనీవిని ఎరుగని రీతిలో 56 వేల ప్రభుత్వ ఉద్యోగ కొలువులను ఇచ్చి మాట నిలబెట్టుకున్నది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి కనీసం ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించినటువంటి దద్దమ్మ ప్రభుత్వం దానికి తోడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి పది సంవత్సరాలు కాలం వెళ్లదీసి మరోసారి రెండు పార్టీలు ఒక్కటై కాంగ్రెస్ పార్టీని ఓడించడం కోసం కుట్రలు కుతంత్రాలు చేస్తుంది దీనికి నిదర్శనమే టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఖరారు చేయకపోవడం అనేది స్పష్టం. ఈ రోజు పట్టభద్రుల్లో ఎమ్మెల్సీ కోసం టిఆర్ఎస్ , బిజెపి ఒక్కటై చీకటి ఒప్పందాన్ని కుదుర్చుకొని తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలకు పూనుకుంటుందని తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేస్తూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాబోయే పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఊట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపిస్తే మరింత ఉత్సాహంతో నిరుద్యోగ యువతీ యువకులకు చేయూతనందిస్తుంది.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే బీసీ కులగణన చేపట్టి దేశంలోనే చారిత్రక నిర్ణయాన్ని లిఖించింది. రాబోయే రోజుల్లో బీసీలకు చట్టసభలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో మేమెంతో మాకంత అనే నినాదాన్ని రాహుల్ గాంధీ పిలుపు మేరకు రేవంత్ రెడ్డి, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ముందుకెళ్తుందని కాబట్టి బిజెపి బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు పట్టించుకోకుండా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డి ని గెలిపించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## జూట మాటలతో అధికారంలోకి కాంగ్రెస్

**బిజెపి అభ్యర్థులు అంజిరెడ్డి , మల్క కొమురయ్య లకు**
**మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి.**
**బిజెపి పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 18 (జనంసాక్షి)** :అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడానికి కోసం కాంగ్రెస్ జూట మాటలు చెప్పిందనీ, ఆచరణ సాధ్యం కానీ , అమలు చేయలేని హామీలు వాగ్దానాలతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని , అందుకే కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని , బిజెపి పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్కకొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత వేసి గెలిపించాలని బిజెపి పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. బిజెపి తాజా మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బిజెపి ముఖ్య నేతలు గ్రాడ్యుయేట్స్ తో ఎమ్మెల్సీ ఎన్నిక నిర్వహణ సమావేశం జరిగింది. పట్టభద్రులను, ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రుల, టీచర్స్ ల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు.బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, మాజీ మేయర్ సునీల్ రావు, డి.శంకర్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారి రాజేంద్రప్రసాద్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి, కటకం లోకేష్, పాదం శివరాజ్, మాజీ కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం పేద కళాకారులను ఆదుకోవాలి..

**సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం ప్రమీల-నగేష్..**
**నంది అవార్డు గ్రహీత పద్మకు ఘనసన్మానం..**



**గోదావరిఖని, జనంసాక్షి:** రాష్ట్ర ప్రభుత్వం పేద కళాకారులను ఆదుకోవాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్ లు కోరారు. ఈ మేరకు మంగళవారం సమతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో తెలంగాణ ఉద్యమ కళాకారిణి, నంది అవార్డు గ్రహీత జనగామ కు చెందిన కామెర పద్మకు ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని అవార్డు గ్రహీతను శాలువాతో ఘనంగా సన్మానించి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. కామెర పద్మ ప్రతిభను గుర్తించి ఇటీవల ఆదర్శ సేవా సంస్థ వారు నంది అవార్డును ప్రధానం చేయడం అభినందనీయమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి పేద కళాకారులను గుర్తించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వాలు పాలకులు స్వచ్ఛంద సంస్థలు కలలను కళాకారులను ప్రోత్సహించాలన్నారు. అవార్డు గ్రహీత కామెర పద్మ మాట్లాడుతూ నా ప్రతిభను గుర్తించి అవార్డులు ప్రదానం చేసిన తెలంగాణ భాష సాంస్కృతిక సంస్థ వారికి, ఆదర్శ సేవా సంస్థ వారికి, నన్ను ఆదరించి ఇంత గొప్ప సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించిన సమతా ఫౌండేషన్ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాద ములు తెలుపుతున్నానన్నారు. శక్తివంచన మేరకు సమాజ సేవలో ముందుంటానని తెలిపారు. జిల్లా నాయకులు దుర్గం విశ్వనాథ్. కుమ్మరి యువరాజ్, ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యులు ముడి మడుగుల సురేష్. చీమల ఆనంద్. చందనగిరి శివప్రసాద్. జుమ్మిడి శాంతి కుమార్. రామగుండం కార్పొరేషన్ నేతకాని సంఘం నాయకులు కుమ్మరి మల్లేష్ , గుమాస కిరణ్, రామగుండం మూడవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు నాసా సునీత తదితరులు పాల్గొన్నారు.

### గెలుపే లక్ష్యంగా పని చేయండి..

ఉన్నప్పుడు పట్టభద్రులను ఇబ్బందులకు గురి చేసిందని సమయానికి జీతాలు ఇవ్వక వారి జీవితాలతో అడుకుందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖే జీతాలు అందజేస్తున్నామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వికసిత భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగానిది కీలకపాత్ర..

వీటి కోసం పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ అనుమతుల జారీని వేగవంతం చేయడం ద్వారా ముందడుగు వేయొచ్చన్నారు. ఎన్ ఎం డీ సీ డైరెక్టం వి.సురేశ్, డైరెక్టర్ , ఎంఈఏఐ హైదరాబాద్ ఛాప్టర్ ఛైర్మన్ వినయ్‌కుమార్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.విశ్వనాథ్, సలహాదారు ఎ.కె.శుక్లా, విశ్రాంత డైరెక్టర్ సత్పతి, ఎన్ఎల్ సీ విశ్రాంత సీఎండీ సురేంద్ర మోహన్ మాట్లాడారు. సింగరేణి జీఎం(కోఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, ఎంఈఏఐ సభ్యులు, మైనింగ్ రంగ నిపుణులు పాల్గొన్నారు.

### ముదురుతున్న ఎండలు.. పెరిగిన నీటి ఎద్దడి

గడువు ముగిసి దాదాపు ఏడాది గడిచిపోతుంది. దీంతో ప్రత్యేకాధికారులతో పాలనను నెట్టుకొస్తున్నారు. కాగా గ్రామాల్లో ఇప్పటికే ఎక్కడి సమస్యలు అక్కడ పెరిగిపోతున్నాయని వాపోతున్నారు. తాగునీటి కష్టాలతో పల్లెలు దారిపొడవునా బోరుబావులను ఆశ్రయించక తప్పదు.

### నుమాయిష్‌లో సింగరేణి స్టాల్‌కు ద్వితీయ బహుమతి

, జీఎం సింగరేణి సేవా సమితి ఉపాధ్యక్షులు ఎస్డి.ఎం. సుభానీ, పీఆర్వో, సేవా సమితి కోఆర్డినేటింగ్ ఆఫీసర్ శ్రీకాంత్‌లు సీఎండీ ఎన్.బలరాంకు అందజేశారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ సింగరేణి స్టాల్‌కు బహుమతి ద్వారా గుర్తింపు రావడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో నిరుద్యోగ యువతీ, యువకులకు కూడా సంస్థ తరఫున వృత్తి శిక్షణలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. 45 రోజులపాటు సాగిన నుమాయిష్‌లో సింగరేణినిలోని 10 ఏరియాలకు చెందిన మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దాదాపు 6 లక్షలకు పైగా విలువ చేసే క్లాత్ బ్యాగులు, జ్యూట్ బ్యాగ్లు, మగ్గంపై తయారీ చేసిన ఉత్పత్తులను విక్రయించారు. తమకు గత 20 ఏళ్లుగా నుమాయిష్‌లో స్టాల్స్, హైదరాబాద్‌లో వసతి ఏర్పాటు చేస్తున్న సింగరేణి యాజమాన్యానికి సేవా సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

### చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని, సబ్జెక్టులో వారీగా రివిజన్ చేయించాలని తెలిపారు. పదవతరగతి తర్వాత ట్రిపుల్ ఐటీ చదవాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు.జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, మండల ప్రత్యేక అధికారిని లక్ష్మి ప్రసన్న, తహసీల్దార్ సతీష్ రెడ్డి, ఎంపీడీఓ రాజేశ్వర్, ఎంపీఒ లక్ష్మి నారాయణ, జిపి సెక్రెటరీ నాగరాజు, ఐకెపి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### నిర్దేశిత పనులను ప్రతి ఒక్కరు సమర్థవంతంగా నిర్వహించాలి

పూర్తి చేయాలని అన్నారు. వైద్యశాఖ పరిధిలో చేపట్టే ప్రతి కార్యక్రమం పై ఆశా లకు సంపూర్ణ అవగాహన ఉండాలని అన్నారు. టీబీ లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి ఎక్స్ రే తీయించాలని అన్నారు. ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ మహిళలను రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు.అంగన్వాడి కేంద్రాలలో పోషక లోపంతో ఉన్న విద్యార్థులను మానిటర్ చేస్తూ వారి ఎదుగుదలకు కృషి చేయాలని పాఠశాలల తనిఖీలలో కొలనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంజూరు చేసిన పనులను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందన్నారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట తాహసిల్దార్ సునీత,ఎంపీడీవో తిరుపతి, ఎంఈఓ రమేష్, ఏ ఈ పి ఆర్ జగదీష్, మండల వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, ప్రాథమిక ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సంజనేష్ కుమార్ , ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

**వేములవాడ(జనంసాక్షి):**మహాశివరాత్రి జాతర నేపథ్యంలో వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను మంగళవారం ఆలయ ఈ ఈ రాజేష్ తో కలిసి టౌన్ సీఐ వీరప్రసాద్ సిబ్బందితో కలిసి పరిశీలించారు.ఎస్పి అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు భద్రతా నేపథ్యంలో పరిసర ప్రాంతాలను పరిశీలించినట్లు తెలిపారు. శివరాత్రికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. మెయిన్ టెంపుల్,లడ్డు కౌంటర్, ఉచిత టిఫిన్, ఉచిత అన్నదానం,పార్కింగ్, క్యూలైన్స్,కోడె క్యూలైన్, కళ్యాణకట్టతో పాటు పరిసర ప్రాంతాలను సిఐ వీరప్రసాద్ పరిశీలించారు.ఆయన వెంట డి ఈ మైపాల్ రెడ్డి, ఏఈ రామ్ కిషన్ రావు, ఆలయ అధికారులు, ట్రాఫిక్ ఎస్ఐ రాజు,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన బద్ది పోచమ్మ ఆలయం




**వేములవాడ, ఫిబ్రవరి 18 (జనంసాక్షి)**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. సోమవారం తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించి దర్శించుకోవడం ఆనవాయితీ,ఈ సందర్భంగా వారు తెల్లవారు జామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భారీ సంఖ్యలో భక్తులు తరలి రావడంతో క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి సుమారు రెండు గంటలకు పైగా సమయం పట్టింది,ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## ఎమ్మెల్సీ ప్రచారం నిర్వహించిన బిజెపి

ముస్తాబాద్ (జనంసాక్షి):ముస్తాబాద్ మండల కేంద్రంలోని మహర్షి ప్రైవేట్ స్కూల్లో ఎమ్మెల్సీ ప్రచారం నిర్వహించిన భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు మెరుగు అంజ గౌడ్ గారి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కి టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి గారికి మద్దతుగా స్థానిక మహర్షి స్కూల్ తో పాటు ప్రభుత్వ పాఠశాలలో అంజిరెడ్డి కి మరియు కొమురయ్య గారికి ఓటుతో మాట్లాడారు విద్యావంతునికే ఓటేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ,మాజీ ఎంపిటిసి పద్మ , మీస సంజీవు, వరి వెంకటేష్, చిగురు ఎంకన్న, పప్పుల శ్రీకాంత్, చిట్లేని శ్రీనివాసరావు, హరిబాబు, బిజెపి కార్యకర్తలు, మహర్షి ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు




# సింగరేణి ఉన్నతికి అహర్నిశలు కృషిచేసే వారికే చోటు

### సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టీకరణ..




**గోదావరిఖని, జనంసాక్షి:**సింగరేణి కాలరీస్ సుస్థిర భవిష్యత్తే ప్రతీ ఒక్క అధికారి, ఉద్యోగికి ప్రథమ కర్తవ్యం కావాలని.. ఇందుకోసం అందరూ తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాల్సిందేనని.. అలసత్వం ప్రదర్శించే వాళ్లకు కంపెనీలో స్థానం ఉండదని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి వీలుగా సంస్థ భవిష్యత్ కోసం వచ్చే పదేళ్లకు అవసరమైన ప్రణాళికలను ప్రతీ విభాగం అధిపతులు సిద్ధం చేయాలని ఆదేశించారు. సింగరేణిలో పని చేస్తున్న అందరికీ కంపెనీ అభివృద్ధికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పునరుద్ఘాటించారు.ఇటీవల తాను బెల్లంపల్లి, రామగుండం రీజియన్లలోని 20 గనుల్లో చేపట్టిన పర్యటనలో కార్మికుల నుంచి తెలుసుకున్న సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. క్షేత్ర స్థాయిలో పరిష్కారం చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల్లో నైపుణ్యాల పెంపుదల, గనుల్లో మ్యాన్ రైడింగ్ వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావడం, మౌలిక సదుపాయాల కల్పన తదితర అన్ని అంశాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు.సంస్థ నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కార్పోరేట్ జీఎంలు తోడ్పాటు అందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ, నాణ్యత పెంపుదలతోపాటు, భూగర్భ గనులకు సంబంధించి టబ్బులను అందుబాటులో ఉంచేలా చూడటం, ప్రాసెస్డ్ ఓవర్ బర్డెన్ నిల్వలను ఉంచుకోవడం, మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, గైర్హాజరీలను నివారించేలా కౌన్సిలింగ్ నిర్వహించడం తదితర అన్ని చర్యలను చేపట్టడం ద్వారా ఉత్పత్తికి దోహదపడవచ్చున్నారు.ప్రతీ ఉద్యోగి, అధికారి ఒక జట్టుగా పనిచేస్తూ సంస్థను అగ్రస్థానంలో నిలబెట్టాలన్నారు.ఉద్యోగులు, అధికారులు ప్రతీ ఒక్కరూ రోజుకు 8 గంటల పాటు కచ్చితంగా పనిచేస్తూ బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని స్పష్టం చేశారు.మస్టర్ పడి బయటకు వెళ్లే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే ప్రతీ ఉద్యోగి విధులకు సకాలంలో వచ్చేలా చూడాలని,గ్రేస్ టైమ్ వరకు మస్టర్ నమోదుకు అనుమతించొద్దన్నారు .సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ పనిచేస్తున్నామా? లేదా అన్నది ఆత్మపరిశీలన చేసుకోవాలని స్పష్టం చేశారు.డైరెక్టర్లు డి.సత్యనారాయణ(ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు ( పీ అండ్ పీ), అడ్వైజర్(ఫారెస్ట్రీ) మోహన్ పర్గేన్, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్‌డీఎం. సుభానీ, జీఎం(సీపీపీ) మనోహర్, జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, అన్ని ఏరియాల జీఎంలు, ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

## ఓబీ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు ఏఐటీయుసి మద్దతు..

### రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి..



గోదావరిఖని, జనంసాక్షి: రామగుండం రీజియన్ పరిధిలోని ఓపెన్ కాస్ట్‌లలో ఉన్న ఓ.బి కాంట్రాక్టు కంపెనీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు గత మూడు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ ల సాధన కోసం సమ్మె చేస్తున్నారని వారి సమ్మెకు సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి మద్దతు తెలుపుతుందని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో భాగంగా కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు గాని, 22 జీవో ప్రకారం వేతనాల హామీని నెరవేర్చాలని కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను స్థానిక రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ చొరవ తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని ఏఐటియుసి పక్షాన కోరుతున్నామని లేనిచో సింగరేణి యాజమాన్యంపై ప్రత్యక్ష పోరాటాలకు ఏఐటియుసి యూనియన్ సిద్ధమవుతుందని ఆయన పేర్కొన్నారు.వారి సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం, ఓ.బి కాంట్రాక్టు కంపెనీలు చొరవ తీసుకుని సమ్మెకు ముగింపు పలకాలని ఆయన కోరారు.



## రాఘవపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు" షీ టీం " అవగాహన సదస్సు

పెద్దపల్లి,ఫిబ్రవరి 18(జనంసాక్షి) : రామగుండం సి.పి .ఎం శ్రీనివాస్ (ఐపిఎస్ ) ఐజి ఆదేశాల మేరకు,షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ ఐ లావణ్య ఆధ్వర్యంలో మంగళవారం పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామం లోని( జెడ్పిహెచ్ఎస్) హై స్కూల్ విద్యార్థలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా (6303923700 )నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ మరియు హెడ్ మాస్టర్ హనుమంత్ ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## వీణవంక చలో విద్యుత్ సౌధ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

టీవీఏసి జేఏసీ రాష్ట్ర నాయకులు ఊట్ల ప్రభుదాస్



**వీణవంక (జనంసాక్షి):** వీణవంక సమస్యలు పరిష్కరించేలానే ఈ నెల 20న హైదరాబాద్ లో చేపట్టే చలో విద్యుత్ సౌధ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీవీఏసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఊట్ల ప్రభుదాస్ ప్రకటనలో కోరారు.రాష్ట్రంలోని 23 వేల మంది ఆర్టిజెన్లను కన్వర్షన్ చేయాలని కోరుతూ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిజెన్ల సమస్యలు పరిష్కరించాలని అన్నారు.చలో విద్యుత్ సౌధ కార్యక్రమానికి వేలాది మంది తరలిరావాలని వీరితో కలిసి రాష్ట్ర విద్యుత్ సీఎండీ కి వినతిపత్రం అందజేస్తామని ప్రభుదాస్ తెలిపారు. ఆర్టిజెన్లను కన్వర్షన్ చేయకపోతే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు ప్రభుత్వం యాజమాన్యమే బాధ్యత వహించాలని అన్నారు.ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించే వరకు దశల వారీగా ఆందోళనలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

### పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు

**ఓదెల,ఫిబ్రవరి 18(జనంసాక్షి) :** ఓదెల మండల కేంద్రంలో మంగళవారం రోజున మారుతీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఉమ్మడి మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్,-కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా. వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం ఓదెల మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టభద్రులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశ నిర్దేశం చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రతి ఒక్క పట్టభద్రునికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసే విధంగా ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం నిర్వహించాలని సూచించారు. సంవత్సరం కాలంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు అందించిన ఉద్యోగాలు రానున్న రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలను క్లుప్తంగా వివరించి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఆళ్ల సుమన్ రెడ్డి,జైపాలు రెడ్డి, గోపు నారాయణ రెడ్డి, చీకట్ల మొండయ్యా, ఆకుల మహేందర్, బోడగుంట శంకర్, రెడ్డి రజినీకాంత్, అంబాలా కొమురయ్య, సిరిశెట్టి రాహుల్, చొప్పరి రాజయ్య, కంకణాల భాస్కర్ రెడ్డి, నాగపూరి,రావి పడాల రాజు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టభద్రులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## తెలుగులో ఉపాధి..ఉద్యోగ అవకాశాలు..

### ప్రపంచ మాతృభాషా దినోత్సవంలో వక్తలు..




**గోదావరిఖని, జనంసాక్షి:**ప్రపంచ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో విస్తృత ఉపన్యాసం ఏర్పాటు చేశారు.మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాట్లాడటానికి జంగారెడ్డిగూడెంలోని చత్రపతి శివాజీ త్రి-శతజయంతి (సీఎస్‌టీఎస్) ప్రభుత్వ కళాశాలలో తెలుగు ఉపన్యాసకులుగా పని చేస్తున్న డాక్టర్ జి.వెంకటలాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.తెలుగులో ఉపాధి..ఉద్యోగ అవకాశాలు అనే అంశంపై ప్రసంగించారు.తెలుగు భాష ద్వారా అనేక రంగాల్లో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని విద్యార్థులకు ఎంతో ఉపయుక్తమైన ఉపాధి-ఉద్యోగ అవకాశాలుపై కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు కళాశాల తెలుగు లెక్చరర్లు ఎస్.సమత, కె.అరుణను కళాశాల ప్రధానచార్యులు/ ప్రిన్సిపల్ అభినందించారు.ఎంతో దూరం నుండి మా కళాశాల విద్యార్థులకు మంచి ఉద్యోగ ఉపాధి అవకాశాల గురించి వివరించడానికి విచ్చేసిన డాక్టర్ జి.వెంకటలాల్‌కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా తెలుగుభాష ద్వారా ఇన్ని అవకాశాలు ఉన్నాయన్న విషయం ఇంతవరకు మాకు ఎవరు చెప్పలేదని విద్యార్థులు స్పందించి ముఖ్యఅతిథికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఏ.సాంబశివరావు, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ జి.సుబ్బారావు, డాక్టర్ పి.శంకరయ్య, డాక్టర్ బి.తిరుపతి, డాక్టర్ జి.శారద, డాక్టర్ డి.కిరణ్మయి, పి.శ్రీదేవి, డాక్టర్ సురేష్, డాక్టర్ నరేష్, డాక్టర్ అజయ్‌కుమార్, డాక్టర్ స్రవంతి, డాక్టర్ నరేష్, పి.ఉషారాణి పాల్గొన్నారు.

# రేపు ఆయుర్వేద వైద్య శిబిరం



యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : మాతా రిసెర్చ్ ఇన్స్ ట్యూట్ ఆఫ్ ఆయుర్వేద సౌజన్యంలో రేపు గురువారం 8వ కాలనీలోని సింగరేణి సిఇఆర్ క్లబ్ నందు ఆయుర్వేద వైద్య శిభిరం నిర్వహించనున్నట్లు డిజిఎం (పర్సనల్) ఎస్.అనిల్ కుమార్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. 20న ఉదయం 10 గం.ల నుండి మధ్యాన్నం 1 గంట వరకు సిఇఆర్ క్లబ్ నందు ఆయుర్వేద నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కావున ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలు ఆయుర్వేద వైద్య శిభిరంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి

### ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్



యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం సెక్టార్ 3 సింగరేణి పాఠశాలను ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల ప్రత్యేక క్లాసుల నిర్వహణ, అల్పాహారం వివరాలు,వాటి నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. మన పాఠశాల 10వ తరగతిలో 100శాతం ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు ఒత్తిడికి గురికాకుండా తగిన సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. ఆయన వెంట పాఠశాల కరెస్పాండంట్, డిజిఎం (పర్సనల్) ఎస్ అనిల్ కుమార్, పాఠశాల హెడమాస్టర్ సుందర్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పేస్, డిఫెన్స్ పై అవగాహన




వేములవాడ, ఫిబ్రవరి 18 (జనంసాక్షి): వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా భారతీయ సాంకేతికతో డి ఆర్ డి ఓ, ఎన్ ఆర్ ఎస్ సి, డిఆర్డి ఎల్, ఇస్రో తయారుచేసిన మిస్సైస్, సాటిలైట్స్ నమూనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కె ఐ వై ఈ స్టేట్ కోఆర్డినేటర్ సాయి చంద్రుడిపై శాటిలైట్ ప్రయోగించబడ్డ ప్రదేశాలు, వాటి పని తీరు, అలాగే భారత రక్షణకు ఉపయోగించే మిస్సైల్స్ శక్తిని విద్యార్థులకు వివరించారు. ఇలాంటి నమూనా ప్రదర్శన విద్యార్థులలో ఆసక్తి తో పాటు ప్రేరణ కలిగించి నూతన ఆవిష్కరణలు రూపొందించడంలో ఎంతగానో ఉపయోగపడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజారత్నం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మల్లేశం, కట్టా రవీందర్, సలాం, కోటేశ్వర్, బాలచందర్, హమీద్, జ్యోతి, శిరోమణి, శ్రీలత, స్వరూప, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ-2 జీఎంని కలిసిన ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ




యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : సింగరేణి కార్పోరేట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్యను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా ఆయన జీఎంని శాలువాతో సత్కరించారు. ఆనంతరం కాలనీ సెక్టార్ 3 సింగరేణి పాఠశాలలో ఏర్పాటు చేయనున్న సిబిఎస్ఇ విద్యకు సంబందించిన పనుల పురోగతి, పాఠశాల భవనం పనులను పురోభివృద్ధిపై చర్చించారు. పాఠశాల భవనం పనులు, సిబిఎస్ఇ విద్యకు సంబంధించిన అనుమతులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఆయన వెంట పాఠశాల కరస్పాండెంట్, డీజీఎం (పర్సనల్) ఎస్ అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు .




## విజ్ఞాన్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నెల్ మార్కుల తనిఖీ

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 18, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ పాఠశాలలో మంగళవారం మండల విద్యాధికారి జి. కృష్ణహరి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ అధికారులు పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ పరీక్షల మార్కులను తనిఖీ చేశారు. మార్చి 21 నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఇంటర్నల్ మార్కులు వార్షిక పరీక్షలలో కలపనున్నందున విద్యార్థుల రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల రికార్డులలో వేసిన మార్కులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల, పాఠశాల పరిస్థితులను కరస్పాండెంట్ మహమ్మద్ లతీఫ్, ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్‌లను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలలో ఎల్లారెడ్డిపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మనోహరా చారి, బొప్పాపూర్ హైస్కూల్ ఉపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, అల్మాస్‌పూర్ హైస్కూల్ ఇంగ్లీష్ టీచర్ కె. లక్ష్మణ్ పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి కే కే మహేందర్ రెడ్డి చేయూత

ముస్తాబాద్ ఫిబ్రవరి 18(జనంసాక్షి): ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ మంగలి దేవవ్వ అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది. కే కే మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో పోతుగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రామ్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండం రాజిరెడ్డి, ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ తాడుపు కొమురయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు గన్నె భాను, చిట్టబోయిన దేవేందర్ ,బండిపెల్లి నవీన్, బాలయ్య , జినుక ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి ఏఐటియుసి కృషి

**హెచ్ఎంఎస్ అనవసరపు ఆరోపణలు మానుకోవాలి**

**గుర్తింపు సంఘంగా బాధ్యతగా వ్యవహరిస్తున్నాం.**

**ఫ్రీమస్టర్లు ఎవరు తీసుకోవడం లేదు**

**ఏఐటియుసి నాయకులు..**




గోదావరిఖని, జనంసాక్షి:సింగరేణిలో గుర్తింపు సంఘంగా గెలిచిన తరువాత ఏఐటియుసి బాధ్యతగా వ్యవహరిస్తూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని, ఏఐటియుసి నాయకులు సింగరేణిలో ఫ్రీ మస్టర్లు ఎవరు తీసుకోవడం లేదని, ఏఐటియుసి నాయకులు అందరు విధులు నిర్వహిస్తూ గనులపై కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని, ఏఐటియుసి పై హెచ్ఎంఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్ చేస్తున్న అనవసరపు ఆరోపణలను ఖండిస్తున్నామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో ఎన్నికలు రాకముందు నుంచే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి నిరంతరం కృషి చేస్తుందని, నేడు కార్మిక వర్గం అనుభవిస్తున్న అనేక హక్కులు ఏఐటియుసి పోరాటం వల్లనేనని, సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు ప్రారంభమైన దగ్గర నుంచి నేటి వరకు ఏఐటియుసి నాలుగు సార్లు గుర్తింపు సంఘంగా గెలిచిందని వారు పేర్కొన్నారు. సింగరేణి చరిత్రలో ఏఐటియుసి యూనియన్ కార్మిక వర్గ సంక్షేమం కోసం వారి హక్కుల కోసం ఉద్యమాలు చేయడం జరుగుతుందని వారు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాల వల్ల సింగరేణిలో నూతన గనులు రావడం లేదని, సంస్థ రక్షణ కోసం, అభివృద్ధి కోసం, కార్మికుల సంక్షేమం కోసం వారి హక్కుల సాధన కోసం ఏఐటియుసి నిరంతరం కృషి చేస్తుంటె ఓర్వలేక ఏఐటియుసి నాయకులు ఫ్రీ మస్టర్లు పడిపోతున్నారని, గుర్తింపు సంఘం కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదని హెచ్ ఎం ఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్ చేస్తున్న విమర్శలు సహేతుకంగా లేవని వారు పేర్కొన్నారు. ఏఐటియుసి పై ఆరోపణలు, విమర్శలు చేస్తే సింగరేణి లో సమస్యలు పరిష్కారం కావని వారు పేర్కొన్నారు. ఏఐటియుసి పై చౌకబారు మాటలు విమర్శలు మానుకోవాలని వారు సూచించారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు తాళ్ళపెల్లి మల్లయ్య, చెప్యాల మహేందర్ రావు, వొడ్నాల మల్లయ్య, గాండ్ల కుమార్, సిరిసిల్ల మల్లేష్, జెరిపోతుల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.




## హిందూస్తాన్ జింక్ లిమిటెడ్ ఉద్యోగులకు శిక్షణ ప్రారంభం

యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : రాజస్తాన్‌లోని హిందూస్తాన్ జింక్ లిమిటెడ్ కంపెనీ నుండి వచ్చిన ఉద్యోగులకు మంగళవారం రామగుండం రెస్క్యూ స్టేషన్‌లో పదిహేను రోజులపాటు రెస్క్యూలో ఇనిషియల్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 14 మంది సభ్యులు పాల్గొనే ఈ ట్రైనింగ్‌లో 7 గురు మహిళలు సభ్యులు పాల్గొంటున్నారని తెలిపారు. సింగరేణి రెస్క్యూ విభాగంలో మొట్టమొదటి సారిగా ఇతర కంపెనీలకు చెందిన మహిళల జట్టుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెస్క్యూ సూపరింటెండెంట్ బి.మాధవరావు, శిక్షకులు ఎస్, భాస్కర రెడ్డి, ఏఎన్, మూర్తి, రెస్క్యూ సభ్యులు పాల్గొన్నారు.

## పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**జమ్మికుంట(జనంసాక్షి):**జమ్మికుంట పట్టణంలోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో 14వ వార్షికోత్సవం సందర్భంగా అర్చకులు సముద్రాల ప్రసాదాచార్యులు, కిశోరాచార్యుల ఆధ్వర్యంలో హోమం, బలిహారం, పూర్ణాహుతి, స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్, శ్రీలత దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

## నకిలీ మందులు విత్తనాలను విక్రయిస్తే చర్యలు తప్పవు

### ముత్తారం మండల వ్యవసాయ అధికారి అనూష



**ముత్తారం (జనంసాక్షి):**కాలం చెల్లిన,మందులను కాని నకిలీ విత్తనాలను విక్రయిస్తే ఫర్టిలైజర్ షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని ముత్తారం మండల వ్యవసాయ శాఖ అధికారి అనూష హెచ్చరించారు. జిల్లా ఉన్నత వ్యవసాయ అధికారులు ఆదేశాల మేరకు మంగళవారం రోజున మండలంలోని లక్కారం గ్రామంలో ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ తనకి లో భాగంగా ఫెర్టిలైజర్ దుకాణాల్లోని నిల్వలను, స్టాక్ రిజిస్టర్లను, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఫర్టిలైజర్ షాపుల్లో విత్తనాల తోపాటు ఫర్టిసైడ్ మందులను కొనుగోలు చేసే సమయంలో రసీదులు తీసుకోవాలన్నారు. బిల్లులో విత్తనలకు మందులకు సంబంధించిన పూర్తి సమాచారం పొందుపర్చారో లేదో పరిశీలించాలని సూచించారు. పంట కాలం పూర్తయ్యే వరకు బిల్లులు జాగ్రత్త పర్చుకోవాలని సూచించారు. రైతులు నాణ్యమైన విత్తనాలతోపాటు మందులను కొనుగోలు చేయాలని, అధికృత డీలర్ల నుంచి మాత్రమే తీసుకోవాలని అన్నారు.ఆమె వెంట ఏ ఈ ఓ శ్రీలేఖ ఉన్నారు.

# ఉపాధ్యాయుల తీరుమారేనా




**గాంధారి, ఫిబ్రవరి18 (జనంసాక్షి) :**విద్యార్థినీయుల పట్ల సభ్యంగా ప్రవర్తించిన ఓ ఉపాధ్యాయుడు, జిల్లాకు చర్చనీయంగా మారింది. గాంధారి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థిని వేధిస్తున్న ఉపాధ్యాయునిపై ఫోక్సో కేసు నమోదు కావడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. గతంలో ప్రస్తుతం చాలామంది ఉపాధ్యాయులు పనిచేసినప్పటికీ ఇలాంటి సంఘటనలు బయటకు రాకపోవడం ప్రస్తుతం ఇటి విషయం బయటకురా వెలుగులు చూడడంతో విద్యార్థుల తల్లిదండ్రులలో ఆందోళన మొదలైంది. కాగా ఇలాంటి కీచక ఉపాధ్యాయుల గురించి ఆందోళన చెందుతున్నట్లు పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బయటకురాని సంఘటనలు బయటకు రాని ఉపాధ్యాయులు తీరును కూడా గతంలో ఉన్నాయనే విషయం కూడా వినిపిస్తుంది. ఇప్పటికైనా ఉపాధ్యాయులు తమ నీచవృద్ధిని వదిలేసి గౌంవప్రదమైన వృత్తులో ఉన్నారు. కాబట్టి దానికి గౌరవనీయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. పట్ల ఉపాధ్యాయులు ఇప్పటికైనా తన చెడాలవాట్లను మానుకొని సద్బుద్ధితో ప్రవర్తించాలని కోరుతున్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా బిజెపిని గెలిపించండి



**గంభీరావుపేట ఫిబ్రవరి 18 (జనంసాక్షి):**మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ మద్దుల రాజిరెడ్డి ,ఆధ్వర్యంలో ఎమ్మెల్సీఅభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి ,టీచర్స్, కొమురయ్య గెలుపు కొరకు ప్రచారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిది దేవసాని కృష్ణ ,మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ ,యాదవ్ సీనియర్ నాయకులు లక్ష్మీపురం రాజు, గౌడ్ పత్తి స్వామి, రాజ్ ఖుషి గుంపుల రవి డాక్టర్ సత్యనారాయణ, సర్వోత్తమ్ జంగిటి రమేష్ రవి బీజేవైఎం మండల అధ్యక్షుడు విగ్నేష్, గౌడ్ నర్సింలు ఎర్ర భాస్కర్, హనుమాన్లు ,దేవేందర్ నాయక్ హరీష్ శంకర్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రతాప తిరుమల్ రెడ్డి సేవలు అభినందనీయం



**హుజూరాబాద్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** హుజూరాబాద్ 4వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ ప్రతాప తిరుమల్ రెడ్డి సేవలు అభినందనీయమని పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు కొనియాడారు. తిరుమల్ రెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా అతని నివాసంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, పలువురు మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నేతలు ప్రతాప తిరుమల్ రెడ్డి తార దంపతులను శాలువతో సన్మానించి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వివాహ వార్షికోత్సవ కేక్‌ను కట్ చేసి స్వీట్లు తినిపించారు. కౌన్సిలర్‌గా తన వార్డులో అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో తన వంతు కృషి చేస్తూ ప్రజల అభిమానం పొందడం గర్వకారణమన్నారు. ప్రతాప తిరుమల్ రెడ్డి దంపతులు ఆయురారోగ్యాలతో ఇలాంటి వివాహ వార్షికోత్సవ వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, ప్రజలకు మరిన్ని సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కేసిరెడ్డి లావణ్య, కళ్లెపెల్లి రమాదేవి, అపరాజ ముత్యంరాజు, కొయ్యాడ కమలాకర్ గౌడ్, యూత్ నాయకుడు విడపు అనురాగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి



**గంభీరావుపేట, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** మండల కేంద్రంలో మంగళవారం రోజు ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పట్టభద్రులు అయినటువంటి ఉమ్మడి మెదక్ , ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ముట్కూరి నరేందర్ రెడ్డిని, గెలిపించాలని, ప్రచారం నిర్వహించారు. దీనికి సానుకూలంగా, ఊరు పురోహితుడు, రాజు పంతులు కరపత్రం అందజేశారు, మండలానికి పాలిటెక్నిక్ కాలేజీ, మంజూరు చేయాలని, బీసీ హాస్టల్ నిర్మించాలని, కోరారు, దీనికి, మండల అధ్యక్షుడు తప్పకుండా నెరవేస్తామని, హామీద్ ఇచ్చాడు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడుతో పాటు జిల్లా ఇంచార్జ్ ఆనంద్, వెంకటి, అంజయ్య, శేఖర్, శ్రీశైలం, కిరణ్, ప్రసాద్ రావు, రాజేష్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చదువుతోటే భవిష్యత్ మారుతుంది

- మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య




**సుల్తానాబాద్,ఫిబ్రవరి 18(జనంసాక్షి) :** విద్యార్థిని విద్యార్థులు సదువుపై దృష్టి సారించాలని, చదువుతోనే భవిష్యత్తు మారుతుందని మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య సూచించారు.మంగళవారం మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్‌లో గల. టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్(బాలుర),గురుకుల పాఠశాలల, పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష పాడ్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య హాజరై ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సుల్తానాబాద్ కు చెందిన యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అన్ని పాఠశాలలో పరీక్ష ప్యాడ్స్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి దాత ఆడిచర్ల శ్రీధర్ తన వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందని ప్రతి ఒక్క విద్యార్థి మంచి ఉన్నత స్థానంలో ఉండాలంటే చదువు ప్రధాన ఆయుధమని,ప్రతి ఒక్కరు మంచి భవిష్యత్తు కోసం ఉన్నతంగా చదువుకొని స్థాయిలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ మా ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి మాకు చేతనైనంతవరకు సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నామని, రానున్న రోజులలో కూడా ఇది ఇలాగే కొనసాగిస్తామని ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలకు దీటుగా ఉండాలన్నదే మా ఫౌండేషన్ లక్ష్యం అని అన్నారు .ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త గాలి పెల్లి కుమార్, గురుకుల ఇంచార్జ్ కృష్ణమాచారీ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడి



**ముత్తారం ఫిబ్రవరి, 18(జనంసాక్షి) :** ముత్తారం మండలం,లక్కారం, ఖాజీపల్లె, సర్వారం, పోతారం, పారుపల్లి, ముత్తారం గ్రామలలో ఎక్సైజ్ సీఐ ఆదేశాల మేరకు ఎస్సై సాయికుమార్ దాడులు నిర్వ హించారు. ఈ దాడుల్లో లక్కారం గ్రామంలోని ఓ మహిళ వద్ద నుండి 4 లీటర్ల గుడుంబా పట్టుకున్న ట్లు ఎక్సైజ్ ఎస్సై సాయి కుమార్ తెలిపారు.అదేవిధంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడిచెర్ల మండల పరిధిలో నుండి ఖమ్మంపల్లి గ్రామానికి గత కొన్ని రోజుల క్రితం ఇద్దరు వ్యక్తులు గుడుంబా సరఫరా చేస్తూ కట్టుబడ్డ వ్యక్తులను మంగళవారం రోజున ముత్తారం తహశీల్దార్ కార్యాలయం తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి ఎదుటి బైండోవర్ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో గుడుంబా స్థావరాలు, బెల్ట్ షాపులపై విస్తృత దాడులు చేయడం జరుగుతుందాని గ్రామాల్లో గుడుంబా నిర్మూలన ప్రతి ఒక్కరు సహకరించాలని ఎక్కడైనా గుడుంబా తయారి, అమ్మకం లేదా సరఫరా జరిగినచో తమకు సమాచారం అందించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది రాజ్ కుమార్, శ్రీనివాస్, శ్యామ్, రవి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో తాగునీటి ఎద్దడికి తావులేకుండా పకడ్బందీ చర్యలు

- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 18(జనంసాక్షి) :** రానున్న వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ నియాజ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గట్టెపల్లి మానేరు వాగులో జరుగుచున్న మంచినీటి సరఫరా మరమ్మత్తు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గట్టెపల్లి మానేరు పరివాహక ప్రాంతం నుండి నిత్యం నీటి సరఫరా స్థానిక భావికి జరుగుతుందని రానున్న



వేసవికాలంలో ఎలాంటి ఇబ్బందులు ప్రజలకు తలెత్తకుండా మంచి నీరును అందించేందుకు చర్యలు చేపడుతున్నామని ఎక్కడ లీకేజీలు ఉన్న సత్వరమే స్పందించి వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. వేసవికాలంలో ఎవరు ఇబ్బందులు పడవద్దనే సంకల్పంతోనే నిత్యం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ సిబ్బంది,పలువురు పాల్గొన్నారు.

# సెల్ టవర్ పనులను నిలిపివేయాలి


- గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు



**ముత్తారం ఫిబ్రవరి 18(జనంసాక్షి) :**ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో జనావాసాల మధ్య నూతనంగా నిర్మాణం చేపట్టిన ఎయిర్ టెల్ సెల్ టవర్ నిర్మాణం ఆపి,దానిని తొలగించాలని ఆ ప్రాంతానికి చెందిన ప్రజలు గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 60 నుండి 100 మంది కుటుంబాలు ఆ సెల్ టవర్ పరిధిలో నివసిస్తున్నామని,టవర్ నిర్మాణం జరిగితే అందరం అనారోగ్యం పాలవుతామని, సెల్ టవర్ నిర్మాణ పనులు ఆపేయవలసిందిగా కార్యదర్శికి వినతిపత్రం అందించామని తెలిపారు.అంతేకాకుండా గ్రామంలో తలెత్తిన ఈ సమస్యను ఉన్నత స్థాయి అధికారులు దృష్టికి తీసుకువెళ్లాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కళాశాల వార్షికోత్సవం స్పోర్ట్స్ డే

◆ విద్యార్థులు ఉత్తీర్ణత శాతం పెంచాలని ప్రిన్సిపాల్ గడ్డం గంగాధర్



**గాంధారి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** విద్యార్థిని విద్యార్థులు చదువులో రాణించినప్పుడు ఉద్యోగాలు సాధిస్తారని గాంధారి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం గంగారం అన్నారు. మంగళవారం కళాశాల ఆవరణలో జరిగిన కళాశాల వార్షికోత్సవం స్పోర్ట్స్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. రాబోవు మార్చి పరీక్షల్లో బాగా చదువుకొని ఉత్తీర్ణశాతం పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా కెమిస్ట్రీ అధ్యాపకులు జెట్టి విజయకుమార్, తండ్రి జట్టి నారాయణ, జ్ఞాపకార్థం కళాశాలలో 868 మార్కులు సాధించి టాపర్గా నిలిచిన అంకిత తల్లిదండ్రులకు 3వేల నగదు తోపాటు బహుమతులు అందజేశారు.అలాగే కెమిస్ట్రీలో 100% మార్కులు సాధించిన రాంజీ, శివాని ఇద్దరికి 500 రూపాయలు చొప్పున అందజేశారు. ఫిజిక్స్ లెక్చరర్ సరిత, మొదటి సంవత్సరం లో అత్యధిక మార్కులు సాధించిన అశోక్ 1000 రూపాయలు, రెండో సంవత్సరం టాపర్ అంకితకు 1000 రూపాయలు నగదు ను ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందజేసారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు డాన్సులు ప్రదర్శించి ఆకట్టుకున్నారు .అనంతరం ఆటలు పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రిన్సిపల్ అధ్యాపకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజగోపాల్,లక్ష్మణ్, శ్రీధర్, రమేష్, వెంకటస్వామి, సరిత, సుజాత, స్వప్న, రాజ్ కుమార్, అంజలి,గణేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల బాలికల భద్రత భరోసాకు పెద్దపీట



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** మహిళల బాలికల భద్రత భరోసాకు పెద్దపీట వేస్తుందని మహిళలు, పిల్లలు మౌనం వీడి, నిర్భయంగా ముందుకు రండని, వేధింపుల నుండి బయటపడండని భరోసా ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో భరోసా సిబ్బంది సేవలను జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి కొనియాడారు. అత్యాచార బాధితులకు, వైద్య,న్యాయ, సైకాలజికల్ సపోర్టు, వంటి సేవలు ఒకే గొడుగు కింద అందిస్తున్న పోలీస్ శాఖ ఉమెన్స్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నడుపుతూ సేవలందించి, జిల్లా ప్రజల మన్ననలు పొందిన కామారెడ్డి జిల్లాలో భరోసా కేంద్రం ప్రారంభమైన ఫిబ్రవరి 16 నుండి అనగా ఒక సంవత్సరం నుండి ఇప్పటి వరకు విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా భరోసా కేంద్రం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎస్పి ఆదేశానుసారం ముఖ్య అతిథితులుగా హాజరైన జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి మరియు సంబంధిత అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. భరోసా కేంద్రం ద్వారా పోక్సో మరియు మహిళలపై అత్యాచార కేసులను నియంత్రించడానికి స్కూల్, కళాశాలలలో తరుచూ అవగాహన, కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. పోక్సో కేసు నమోదు అయినప్పటి నుండి చివరి వరకు బాధితులకు అండగా వుంటూ, నేరస్తులకు శిక్ష పడేలా చేయడమే భరోసా ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తమకు జరిగిన అన్యాయం గురించి నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదు నమోదు చేయాలని, న్యాయస్థానం ముందు దోషులకు శిక్ష పడినప్పుడే తిరిగి నేరం చేయడానికి వెనకడుగు వేస్తారని, అన్నారు. భరోసా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, రాత్రి పగలు అని తేడా లేకుండా ఎళ్లవేలలా పిల్లల, మహిళల రక్షణకు అందుబాటులో ఉండాలని, సూచించారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగనీయకుండా, అన్ని డిపార్ట్మెంట్ అధికారులతో సమన్వయంతో విధులు నిర్వహించాలని అన్నారు. భరోసా కేంద్రాలలో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందని, అదనపు ఎస్పీ తెలిపారు. ఉమెన్స్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో న్యాయ సలహాలు, వైద్యం, సైకాలజీ తదితర సేవలు అదించడం జరుగుతుందని, అన్నారు. నిరాదరణకు గురైన మహిళలు బాలలకు భరోసా కల్పించేందుకు కామారెడ్డి జిల్లాలో భరోసా కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 72 కేసులు నమోదు కాగా 49 ఫోక్సో కేసులు ఉన్నాయని అన్నింటికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న 45 మంది బాధిత మహిళలకు 10,12,500 రూపాయలు అందించడం జరిగిందనీ,. పిల్లలకు 24/7 సేవలు అందిస్తుందన్నారు.భరోసా సెంటర్ నందు శిక్షణ పొందిన సిబ్బంది, భాదిత మహిళలను అక్కున చేర్చుకొని వారిలో కొండత ధైర్యాన్ని నింపుతూ సమస్యలతో భరోసా సెంటర్కు వచ్చిన వారికి నిష్ణాతులైన కౌన్సర్ లచే కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు, పోక్సో అత్యాచార కేసుల్లో భాదిత మహిళలకు అన్ని రకాల సేవలు మెడికల్, లీగల్ మరియు కాంపెన్సేషన్ ఒకే వేదికగా అందిస్తూ, భాదితులకు బాధ నుండి విముక్తి కల్పిస్తూ సత్వర న్యాయం చేకూరేలా సేవలందిస్తున్న భరోసా సిబ్బంది సేవలను జిల్లా ఎస్పి సింధు శర్మ అభినందించారని అడిషనల్ ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య,, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మురళి, ఆర్ఐలు సంతోష్ కుమార్, నవీన్ కుమార్, కృష్ణ, బారోసా కేంద్రం యస్ఐ జి జ్యోతి, భరోసా కేంద్రం కోఆర్డినేటర్ టి. కవిత, భరోసా సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ పాఠశాలలో అట్టహాసంగా టిఎల్ఎం మేళ



**పిట్లం,ఫిబ్రవరి18,(జనంసాక్షి) :** మండల పరిధిలోని పెద్ద రాంపూర్ పాఠశాలలో ప్రాథమికస్థాయి కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు.గతంలో ఎక్కడలేని విధంగా గ్రామీణ స్థాయి, ప్రాథమిక పాఠశాలలో బోధనాభ్యాసన(టిఎల్ఎం) మేళను మంగళవారం నిర్వహించారు.అనంతరం జిల్లా కో ఆర్డినేటర్ వేణు ముఖ్య అతిథిగా హాజరై మేళాను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఎల్ఎం మేళాలు పిల్లలకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి రమణరావ్,మండల విద్యాధికారి దేవిసింగ్,రాంపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత,ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిల్లులు చెల్లించకపోతే నిర్వహణ కష్టం

◆ ఎంపిడివోకు వినతిపత్రం అందచేసిన కార్యదర్శులు



**పిట్లం,ఫిబ్రవరి18,(జనంసాక్షి) :** గ్రామ పంచాయతీల నిర్వహణ కోసం ఆగస్టు నెల నుండి పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని మండల అభివృద్ధి అధికారి కమలాకర్కు మంగళవారం మండల పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి అవసరం ఉన్న నిధులను నేరుగా టిఎస్ బి పాస్ ఖాతాకు విడుదల చేయాలని,గ్రామ పంచాయతీ నిధులను ట్రెజరీకి అనుసంధానం లేకుండా నేరుగా చెల్లించేందుకు అవకాశం కల్పించాలని తెలిపారు.ఫర్మ్ వారు అప్పు ఇవ్వకపోతే మార్చ్ 1వ తేదీ నుండి పంచాయతీల నిర్వహణ కష్టం అవుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వి.నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

◆ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పిలుపు



సుల్తానాబాద్,ఫిబ్రవరి 18(జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వూ నరేందర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులతో మమేకమై పనిచేయాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పిలుపునిచ్చారు. మంగళవారం ఎలిగే డు, జూలపల్లి మండలాలకు చెందిన ముఖ్య కార్యకర్తలు, నాయకులతో తన నివాసంలో సమావేశమై దిశా దశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ సమయం తక్కువ ఉన్నందున ప్రతి నాయకుడు కార్యకర్త క్షేత్రస్థాయిలో పట్టభద్రుల వద్దకు వెళ్లి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని సూచించారు. నరేందర్ రెడ్డి గెలుపుతో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలన్నారు. కరీంనగర్, ఆదిలాబాద్,నిజాంబాద్,మెదక్ పట్టభద్రుల అభ్యర్థిగా ఆల్ఫోర్స్ కళాశాలల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి ప్రజాసేవ చేయడానికి ముందుకు వస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డి బలపరిచిన అభ్యర్థిగా బాధ్యతతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ నాయకులు దుగ్యాల సంతోష్ రావుతోపాటు ఎలిగేడు, జూలపల్లి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన పట్టణ సీఐ



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** ఈనెల 25 నుండి 27 వరకు జరగనున్న మహాశివరాత్రి జాతర సందర్భంగా మంగళవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను ఆలయ ఈఈ రాజేష్ తో కలిసి పట్టణ సీఐ వీరప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ వీరప్రసాద్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు మహాశివరాత్రి జాతర సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉంటున్న క్రమంలో భద్రతా కొరకు ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించినట్లు తెలిపారు. శివరాత్రికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా,అవాంఛనీయ సంఘటనలు జరగకుండ ప్రణాళికతో ముందుకు వెళ్తామన్నారు. ప్రధాన ఆలయము,లడ్డు కౌంటర్, ఉచిత టిఫిన్,ఉచిత అన్నదానం,పార్కింగ్, క్యూలైన్స్,కోడెల క్యూలైన్, కళ్యాణకట్టతో పాటు ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించమన్నారు.అయన వెంట ఆలయ డిఈ మైపాల్ రెడ్డి,ఏఈ రామ్ కిషన్ రావు, ఎస్పీఎఫ్ ఏఎస్ఐ మహేందర్, సిబ్బంది, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

◆ కార్యకర్తలకు నాయకులకు దిశా దశ నిర్దేశం చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు





**సుల్తానాబాద్,ఫిబ్రవరి 18(జనంసాక్షి) :** ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి గెలిపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సూచించారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని నరహరి ఫంక్షన్ హాల్లో, సుల్తానాబాద్, ఓదెల, మండల ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ అదిలాబాద్ నిజాంబాద్ మెదక్ కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకుడు కార్యకర్త పట్టభద్రుల మద్దతు కోరాలని, నరేందర్ రెడ్డిని గెలిపించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మి నుపాల ప్రకాష్ రావు, కేడీసీసీ జిల్లా డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్పర్సన్ బిరుదు సమతా కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నేత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధన నాయక్ దామోదర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆహార కల్తీ మహమ్మారిపై అంగన్వాడి కేంద్రాల్లో చైతన్య సదస్సు

◆ అవగాహన కల్పించిన వినియోదారుల బోధన్ డివిజన్ కమిటీ

**బోధన్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** నిజామాబాద్ జిల్లా బోధన్ డివిజన్ అధ్యక్షకార్యదర్శిలు మరోజు సుధాకర్ చారి, సల్లుర్వార్ అశోక్ చారిల ఆద్వర్యంలో బోధన్ డివిజన్ అంగన్వాడీ కేంద్రాల్లో ఆహార కల్తీ – అయోడిన్ ఉప్పు లో ప్లాస్టిక్ అంశము పై చైతన్య సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ, ఆహార కల్తీ మహమ్మారి రోజు రోజుకు విజృంభిస్తున్న క్రమంలో వినియోగదారులుగా అందరూ చైతన్య వంతులు కావాలని అన్నారు. ఉప్పు, పప్పులు, వంటనూనెలు మొదలుకొని వివిధ రకాల అయోడిన్ ఉప్పులు ప్లాస్టిక్ సంచుల్లో అమ్మకం జరుగుతున్నందున మైక్రో ప్లాస్టిక్ కడుపులోకి చేరడం, క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. ప్లాస్టిక్ ప్యాకింగ్ వలన అయోడిన్ ఉప్పు లక్ష్యం వృధా అయిపోతున్నదని, కాబట్టి అన్ని రకాల ఉప్పు తయారీ దారులు ప్లాస్టిక్ కవర్ లలో ప్యాకింగ్ చేయరాదని తెలిపారు. ఆహార భద్రతా ప్రమాణాల చట్టం 2013 నిబంధనల ప్రకారం ఆహార పదార్థాలను ఒక వేళ ప్యాకింగ్ లో చేస్తే, ఆ ప్లాస్టిక్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలు ప్యాకింగ్ పై ముద్రించాలని తెలిపారు. కాని వివిధ రకాల అయోడిన్ ఉప్పు తయారీ సంస్థలు నాసిరకం ప్లాస్టిక్ కవర్ లలో ఉప్పు ప్యాకింగ్ చేసి,



చిన్న పిల్లలతో సహా అందరికీ క్యాన్సర్ రావడానికి కారణం అవుతున్నారని సాంబరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, , ఉపాధ్యక్షుడు వి.యన్.వర్మ, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, ,బోధన్ అధ్యక్షకార్యదర్శులు మరోజు సుధాకర్ చారి,సల్లుర్వార్ అశోక్ చారి,రూరల్ ఇంచార్జీ కార్యదర్శులు యాటకర్ల దేవేష్,గ్గెని రత్నాకర్, మహాదేవుని శ్రీనివాస్,అంగన్వాడీ సీడీపీఓ జానకి,సూపర్వైజర్ రాధికా అంగన్వాడి టీచర్ సరోజ , అంగన్వాడి వెల్పర్స్, విద్యార్థిని విద్యార్థులు బాలింతలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొని వంట నూనెలు, కందిపప్పు, ఫోర్టిఫైడ్ బియ్యం నిల్వ లలో జాగ్రత్తల పై నేడు బోధన్‌లోని రెండు సెంటర్లు గోసం బస్తి గల్లీలోలో అంగన్వాడీ కార్యకర్తలను చైతన్య వంతులను చేశారు.

# ఆర్కే కాలేజీలో ఘనంగా రామకృష్ణ పరమహంస జయంతి వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** ఫిబ్రవరి 18 ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీ రామకృష్ణ పరమహంస జయంతి వేడుకలు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. వారి చిత్ర పటానికి పూల మాల వేసి పూజించారు. పూజ్య రామకృష్ణ పరమ హంస ప్రముఖ శిష్యుడు స్వామి వివేకానందాను ఎట్లాగైతే తీర్చిదిద్ది, ప్రపంచానికి అందించారో, అదే విధంగా గత 22 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం విలువలతో కూడిన ఉత్తమ విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తును ఉత్తమమైన రీతిలో తీర్చిదిద్దుతున్నామని ఆర్కే సీఈవో డాఎం జైపాల్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాఎం నాగరాజు, హాజరై ఐబీఎం కంపెనీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సెమినార్ ను పరిశీలించి, మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి విద్యార్థి వారి వారి నైపుణ్యాలకు అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌లో తగిన రీతిలో శిక్షణ తీసుకుంటే వారి కెరియర్ ఉత్తమంగా ఉంటుం దని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే కరస్పాండెంట్ డాఎం జైపాల్ రెడ్డి, డాక్టర్ నాగరాజు, ఐబీఎం ప్రతినిధి ప్రతీక్, ప్రిన్సిపల్స్ సైదయ్య, దత్తాత్రి, నవీన్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, గంగాధర్, శంకర్, వైస్ ప్రిన్సిపల్స్, ఏవో, అధ్యాపకులు విద్యా ర్థులు పాల్గొన్నారు.







# ప్రసన్న హరికృష్ణకు గౌడ సంఘాల మద్దతు

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల అభ్యర్థి డాక్టర్ పులి ప్రసన్న హరికృష్ణకు గౌడ సంఘాలు మద్దతు ప్రకటించాయి. మంగళవారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో విలేఖర్ల సమావేశంలో గౌడ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అమరగాని నర్సయ్య గౌడ్, ఉపాధ్యక్షులు కోడూరి మహేందర్ గౌడ్, కోశాధికారి పర్కాల మురళి గౌడ్, సర్వాయి పాపన్న గీత పారిశ్రామిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురాములు మాట్లాడుతూ... పట్టభద్రుల ఉన్నతి కోసం, నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడానికి తన 19 సంవత్సరాల ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణ గెలుపు కోసం గౌడ సంఘాలు కలసికట్టుగా కృషి చేయాలన్నారు. పేద విద్యార్థుల కోసం ఉచిత కోచింగ్ సెంటర్లు, అవసరమైన వారికి ఉచితంగా స్టడీ మెటీరియల్, పాఠ్యపుస్తకాలు అందిస్తున్న గొప్ప వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి ప్రసన్న హరికృష్ణ అని ఆయనకు పట్టభద్రులు, నిరుద్యోగులు, యువత అండగా నిలువల్సిన తరణమిదేనన్నారు. కరోనా సమయంలో చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామంలో తల్లిదండ్రులు చనిపోయి అనాథలైన ఇద్దరు అమ్మాయిల దాదాపు మూడు లక్షలు అందజేసిన గొప్ప మనసున్న వ్యక్తి ప్రసన్న హరికృష్ణ అని పట్టభద్రుల సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న ఆయన ఆ సమస్యల పరిష్కరానికి కృషి చేస్తారనే



నమ్మకం ఉండడం వలన గౌడ సంఘాల ద్వారా ఆయనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు వారు వెల్లడించారు. పట్టభద్రులు, నిరుద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు, యువత పక్షాన తన గొంతు వినిపించడానికి ఈ ఎన్నికల బరిలో నిలిచిన అయనను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో గౌడ సంఘాల నాయకులు పార్వతి నర్సయ్య గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, బుర్ర ముత్తయ్య గౌడ్, వంగ వెంకటయ్య గౌడ్, పంజాల లచ్చయ్య గౌడ్, కోడూరి మహేందర్ గౌడ్, సర్వాయి పాపన్న మంద పరశురాం గౌడ్, బుర్ర జగదీశ్వర్ గౌడ్, నేరెల్ల నాగన్న గౌడ్, గడ్డమీది రాజేషం గౌడ్, పంజాల మల్లేశం గౌడ్, సర్వాయి పాపన్న గీత పారిశ్రామిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురాములు గౌడ్, కలర్ సత్తన్న గౌడ్, ముత్యం శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పిసిసి అధ్యక్షుని కలిసిన జిల్లా అధ్యక్షుడు లవకుమార్

**కథలాపూర్, పిబ్రవరి 18(జనంసాక్షి) :** వేములవాడ నియోజకవర్గం విప్ ఎమ్మెల్యే ఆది శీను నియోజకవర్గంలో అనునిత్యం కష్టపడుతూ వేములవాడని యోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడి పిస్తూ ప్రజల్లో అందుబాటులో ఉండి వేములవాడ నియోజకవర్గన్ని అభివృద్ధి చేస్తున్న సందర్భంగా అది శ్రీనుకి మంత్రి పదవి ఇవ్వాలని. జగిత్యాల జిల్లా రెడ్డి జాగృతి అధ్యక్షుడు లవకుమార్ పిసిసి తెలంగాణ అధ్యక్షుడు మహేష్ గౌడ్‌ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



# పోలీసుల కస్టడీలో అక్రమంగా భూమిని ఆక్రమించిన నిందితులు

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** కరీంనగర్ కట్టరాంపూర్‌కు చెందిన సర్వేనెంబర్ 954లో నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి తప్పుడు హద్దులు చూపుతూ అసలు యజమాని అయిన బాధితుడి భూమిని పలువురికి విక్రయించిన ఘటనలో 13 మందిపై కేసు నమోదు కాగా, వారిలో ప్రధాన నిందితులైన నలుగురిని కరీంనగర్ మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన బల్మూరి రమణ రావు (50), కరీంనగర్ గణేష్ నగర్ కు చెందిన దాసరి సంజీవ రెడ్డి (38), దాసరి బుచ్చి మల్లా రెడ్డి (67), కరీంనగర్ క్రిస్టియన్ కాలనీ కి చెందిన మొహమ్మద్ బషీర్ (54) లను కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి కోటేశ్వర్ ఈ నెల 14వ తేదీ శుక్రవారం రోజు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచి, రిమాండు విధించిగా కరీంనగర్ జైలుకు తరలించిన విషయం విధితమే. అయితే ఈ కేసుకు సంబందించిన మరింత సమాచారం సేకరించేందుకుగాను అందులో ముగ్గురు నిందితులను కరీంనగర్ మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన బల్మూరి రమణ రావు (50), కరీంనగర్ గణేష్ నగర్‌కు చెందిన దాసరి సంజీవ రెడ్డి (38), కరీంనగర్ క్రిస్టియన్ కాలనీకి చెందిన మొహమ్మద్ బషీర్ (54)లను మంగళవారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలీసు కస్టడీకి తీసుకుని నిందితుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించి ఈ కేసుకు సంబందించిన పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీన పరుచుకున్న కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి.కోటేశ్వర్.



# సమాజంలో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

**బోధన్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** పాఠశాల స్థాయి నుంచి సమాజంలో ఉన్నత స్థాయిలో ఎదిగేలా విద్యార్థులను తయారుచేసే వారే ఉపాధ్యాయులని పెంటాకలాన్ జడ్పీ హైస్కూల్ హెచ్ఎం నర్సడిగల్ల అబ్బయ్య అన్నారు. మంగళవారం పెంటాకలాన్‌లో జడ్పీ హైస్కూల్ వార్షికోత్సం,10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో భాగంగా సహకరిస్తున్న గ్రామ పెద్దల సేవలను, ఉపాధ్యాయుల సేవలను మరువలేమని అన్నారు. దాతల సహకారంతో పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం , ఉపాధ్యాయుల సౌకర్యార్థం టాయిలెట్‌లు నిర్మించడం జరిగిందని తెలిపారు.అలాగే పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషి చేశామన్నారు.అనంతరం బర్దిపూర్‌కు చెందిన స్వర్గీయ సుంకరి లింగయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మనోహర్, కూతురు నవనీత,అల్లుడు రాజు పాఠశాల విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు అందించారు. ఈ సంధర్భంగ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామస్థులను అలరించాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లస్మయ్య, ఉపాధ్యాయులు పాటల శ్రీనివాస్, విద్యాకమిటి చైర్మెన్ పద్మావతి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**గాంధారి, ఫిబ్రవరి18 (జనంసాక్షి) :** ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా గాంధారిలో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్లను కలవడం జరిగింది..ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించడం జరిగింది. ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది..ఈ కార్యక్రమంలో కోఆర్డీ నేషన్ కమిటీ సభ్యులు తాడ్వాయి సంతోష్, వజీర్ ముకుంద్ రావు, సీతాయిపల్లి శ్రీను, కుమ్మరి రాములు, సొసైటీ చైర్మన్ సాయికుమార్, మాజీ ఎంపిటీసీ కామెల్లి బాలరాజు, మాజీ సర్పంచ్ సంజీవు, సంగని బాబా, మదర్, నితిన్,గడ శంకర్, బషీర్, మమ్మాయి నర్సింలు, దేమే శ్యామ్,తేదీ తరులు పాల్గొన్నారు..



# పట్టుభద్రుల ఎమ్మెల్సీ గెలుపు కోసం కార్య చరణ వేగవంతం చేయాలి

◆ ఎమ్మెల్యే మదన్ మోహన్

**గాంధారి, ఫిబ్రవరి18 (జనంసాక్షి) :** ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా గాంధారిలో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్లను కలవడం జరిగింది..ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించడం జరిగింది..ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది..ఈ కార్యక్రమంలో కోఆర్డీ నేషన్ కమిటీ సభ్యులు తాడ్వాయి సంతోష్, వజీర్ ముకుంద్ రావు, సీతాయిపల్లి శ్రీను, కుమ్మరి రాములు, సొసైటీ చైర్మన్ సాయికుమార్, మాజీ ఎంపిటీసీ కామెల్లి బాలరాజు, మాజీ సర్పంచ్ సంజీవు యాదవ్, సంగని బాబా, మదర్, నితిన్,గడ శంకర్, బషీర్, మమ్మాయి నర్సింలు, దేమే శ్యామ్, పాల్గొన్నారు.

